నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 29, జూన్ 2024
పేజీలు: 04



# దళారుల మాటలు నమ్మవద్దు..

- జూలై తర్వాత కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం అందజేస్తాం..
- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

పెద్దమందడి, నేటి ఫోకస్ న్యూస్:

దళారుల ప్రమేయం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతోపాటు తులం బంగారం జూలై మాసం తర్వాత లబ్ధిదారులకు అందజేస్తామని ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు. శుక్రవారం పెద్దమందడి మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పెండింగ్ లో ఉన్న మరో 105చెక్కు మిగతా 2లో..



# పెద్దమందడిలో ప్రోటోకాల్ రగడ



## అధికార పార్టీలోనే రెండు వర్గాలు..

- చిన్నారెడ్డితో పాటు మల్లు రవి ఫోటో లేకపోవడంతో అసహనం
- సోషల్ మీడియా వేదికగా అధికారులపై ఆగ్రహం..

పెద్దమందడి, నేటి ఫోకస్ న్యూస్:

పెద్దమందడి మండల సర్వసభ్య సమావేశంలో ప్రోటోకాల్ పై రగడ నెలకొంది. శుక్రవారం జరిగిన జనరల్ బాడీ సమావేశానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాగా ప్రోటోకాల్‌లో భాగంగా కేబినెట్ హొదా కలిగిన చిన్నారెడ్డి ఫోటో, నూతనంగా ఎన్నికైన నాగర్ మిగతా 2లో..



# ఘనంగా చిన్నన్న జన్మదిన వేడుకలు

- ఊరూరా కేకులు కోసి వేడుకలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు
- ఆలయాల్లో పూజలు, పాఠశాలల్లో పెన్నులు, పుస్తకాలు, ఆసుపత్రుల్లో బ్రెడ్, పండ్లు పంపిణీ

2లో..





# ఎంతోమంది విద్యార్థుల ఎదుగుదలకు కృషిచేసిన శ్రీధర్..



2లో..

# పెద్దమందడిలో ప్రోటోకాల్‌పై రగడ

(మొదటిపేజీ తరువాయి..)

కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ఫోటో లేకపోవడంతో అధికార పార్టీకి చెందిన చిన్నన్న వర్గీయులు సోషల్ మీడియా వేదికగా ఆందోళనకు దిగారు. చిన్నారెడ్డి ఫోటో లేకపోవడంతో పాటు సమావేశం ఫ్లెక్సీపై పాత ఎంపీ రాములు ఫోటో ఉండడంతో వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అధికార పార్టీలోనే రెండు వర్గాలు ఉండడం చిన్నారెడ్డి ఫోటో లేకుండా ఉండడంతో ఎమ్మెల్యే మేఘారెడ్డి సైతం ఏమీ మాట్లాడలేని దుస్థితి నెలకొంది. ఫలితంగా తప్పని పరిస్థితిలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని నూతన ఎంపీ ఫోటోకు బదులు పాత ఎంపీ ఫోటో ప్రచురించడంతో ఎమ్మెల్యే మెగా రెడ్డి అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. కాగా కాంగ్రెస్ నాయకులు మరీ ముఖ్యంగా చిన్నారెడ్డి వర్గీయులు ప్రోటోకాల్ తప్పిదాలపై సోషల్ మీడియా వేదికగా కూడా మరోసారి తప్పిదాలు చేయొద్దని అధికారులను హెచ్చరించారు.



# ఘనంగా చిన్నన్న జన్మదిన వేడుకలు

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్‌న్యూస్- జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి:

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి 72వ జన్మదిన వేడుకలను శుక్రవారం ఎన్నడూ లేని విధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రస్తుతం రాజకీయపరంగా పోటా పోటీ నెలకొనడంతో చిన్నన్న అయిష్టానికి విరుద్ధంగా ప్రతి గ్రామం, మండలం, కూడళ్ళు, చౌరస్తాలు, ప్రధాన పట్టణాల్లోనూ ఆయన జన్మదిన వేడుకలను ఎంతో వైభవంగా జరుపుకున్నారు. కొందరు హైదరాబాద్ వెళ్లి ఆయన నివాసంలో పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దీంతో పాటుగా ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, అనాథాశ్రమంలో విద్యార్థులకు భోజనం చాక్లెట్ లు కేక్ లు కోసి సంబరాలు జరిపారు. అలాగే పలువురు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, చర్చిలు, మసీదులలో ప్రార్థనలు చేసి చిన్నారెడ్డి పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. తొలిసారిగా ఈ స్థాయిలో బర్త్డే వేడుకలను చిన్నన్న అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు చేపట్టడం రాజకీయ వర్గాల్లో జోష్ నింపింది.




# ఎంతోమంది విద్యార్థుల ఎదుగుదలకు కృషిచేసిన శ్రీధర్

- గౌరవంగా పదవీ విరమణ పొందడం శ్రీధర్ అదృష్టం
- వివిధ శాఖల జిల్లా అధికారుల ప్రశంశలు..

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్) జూన్ 28:

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహాల విద్యార్థుల అభ్యున్నతి కోసం 40 సంవత్సరాల పాటు అహర్నిశలు కృషి చేసి శుక్ర వారం గౌరవ ప్రదంగా పదవీ విరమణ పొందడం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీధర్ జి అదృష్టమని వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రశంసించారు. జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిగా, ప్రస్తుతం బీసీ వెల్ఫేర్ సహాయ అధికారిగా పనిచేస్తున్న శ్రీధర్ జి పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని సుఖ జీవన్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. శ్రీధర్ జి పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా అధికారులు డాక్టర్ జి. వి రమేష్, రామ్ లాల్, ఖాజా నిజాం అలీ మైనుద్దీన్, రమాదేవి, భూపాల్ రెడ్డి, కిరణ్ కుమార్ తదితర శాఖల అధికారులు వసతి గృహాల అధికారులు శ్రీధర్ జి కుటుంబ సభ్యులు వారిని ఘనంగా సత్కరించారు. ఆయనను సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ.. సంక్షేమ శాఖలో 40ఏళ్ల సుదీర్ఘ కాలం శ్రీధర్ జి విద్యార్థుల అభ్యున్నతికై పనిచేసి సేవలు అందించడం అభినందనీయమన్నారు. శ్రీధర్ జి నాగర్ కర్నూల్ జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిగా మంచి సేవలందించడం, జిల్లాలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహాల అభివృద్ధికి ఆయన అందించిన సేవలు ఎంతో మందికి ఉద్యోగులకు ప్రేరణ ఇచ్చాయన్నారు. శ్రీధర్ జి తన ఉద్యోగ జీవితంలో ఎన్నో ప్రదేశాల్లో వసతి గృహాల అధికారి నుండి జిల్లా స్థాయి అధికారి వరకు సేవలందించాలని పలువురు జిల్లా అధికారులు కుటుంబ సభ్యుల తెలిపారు. ఈ సందర్భంగా వెనకబడిన తరగతుల సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల అధికారులు కుటుంబ సభ్యులు శ్రీధర్ జి పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ హోదాల ఉద్యోగ జీవితంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు శ్రీధర్ జి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ జి కుటుంబ సభ్యులు ఆత్మీయులు తదితరులు పాల్గొన్నారు.






# దళారుల మాటలు నమ్మవద్దు


(మొదటిపేజీ తరువాయి..)

లను త్వరలోనే అందజేసేందుకు కృషి చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం ఇప్పించేందుకు దళారులు లబ్ధిదారులను మభ్యపెడుతున్నట్లు తమకు సమాచారం ఉందని అలాంటి వారి మాటలు నమ్మకుండా నేరుగా అధికారులను సంప్రదించాలని లేదంటే తనను కలవాలని సూచించారు. అవినీతికి ఆస్కారం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చక్కటి పాలన అందిస్తోందని అన్నారు. అనంతరం త్వరలో పదవీచ్యుతులు కానున్న జడ్పీ చైర్మన్ తో పాటు జెడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పిటిసి రఘువర్ధన్ రెడ్డి,ఎంపీపీ రఘు ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, వివిధ గ్రామాల ఎంపిటీసీలు పాల్గొన్నారు.

# మహిళలకు కాంగ్రెస్ పెద్దపీట

- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మీ, నిర్మల రెడ్డి..

నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:



ఐదవ డివిజన్ లో కార్పొరేటర్ రజిత రెడ్డి, మహిళా కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, మేడ్చల్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి చింతల నిర్మల రెడ్డి, కార్యదర్శి రఫియా బేగం ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గంలోని ఐదవ డివిజన్ నూతన మహిళా కాంగ్రెస్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీలో శ్రావణి గౌడ్, గడ్డం శైలజ,ఇంతియాజ్ బేగం మహిళా కమిటీలో నియమించడం జరిగింది ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో మహిళలను గౌరవించి సముచిత స్థానాన్ని కల్పిస్తున్న రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు అందరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడి కృషి చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సాధారణ ప్రసవాలు జరిగేలా వైద్యులు కృషి చేయాలి



**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి జిల్లాలో సీజేరి యన్ ద్వారా ప్రసవాలు అధి కంగా జరుగుతున్నాయని దీని ని నివారించి సాధారణ ప్రస వాలు చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్యులను ఆదేశించారు. శుక్రవారం మధ్యా హ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అధికా రులు, డాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నమోదు అవుతున్న ట్రెయిమిస్టర్ లు, అనీమియా కేసులు, ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్లో జరుగుచున్న ప్రసవాలు, సీజనల్ వ్యాధుల పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, సీజేరియన్ కాకుండా సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో 54 శాతం ప్రసవాలు జరుగుతు న్నాయని అందులో 75 శాతం సీజేరియాన్ ద్వారా ప్రసవాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశా రు. ప్రైవేట్ ఆసుపత్రులను క్రమం తప్పకుండా సంద ర్శించి సుజేరియన్ కేసుల పై ఆరా తీయాలన్నారు. అవసరం లేకున్నా సిజేరియన్ చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ట్రైమిస్టర్ నమోదు ప్రక్రియ సజావుగా జరగాలని గర్భిణీలకు సుఖ ప్రస వం జరిగే వరకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వ్యాప్తి చెందకుండా దోమల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. 2021 నుండి ఇప్పటి వరకు జిల్లాలో నమోదు అయిన డెంగ్యూ కేసుల వివరాలు నివేదిక రూపంలో ఇవ్వాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జయచంద్ర మోహన్, మెడికల్ ఆఫీసర్లు, ప్రోగ్రాం ఆసర్లు తదితరులు పాల్గొన్నారు.

## మోటమర్రి హెడ్మాస్టర్‌కు డిఇఓ ఘన సన్మానం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జూన్ 28:** మండల పరిధిలోని మోటమర్రి గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న టువంటి ఎండి రహీముద్దీన్ ఈనెల 30వ తారీఖు పదవీ విరమణ కాబోతున్న సందర్భంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో ఈ సోమశేఖర శర్మ ఆధ్వర్యంలో డీఈఓ టి జి టి కార్యాలయ సిబ్బంది ఎండి రహీముద్దీన్ ని ఘనంగా పూలమాల, శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఎస్ జి టి గా,ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులుగా,పీజీ హెడ్మాస్టర్ గా వారు చేసిన సేవలని కొనియాడారు.







# ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నిలువ నీరు ఉండకుండా శుభ్రం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారుల ను ఆదేశించారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వా ర్‌తో కలిసి వీపనగండ్ల, చిన్నంబావి మండలాల్లో పర్యటించి డ్రై డే నిర్వహణను పరిశీలించారు. ఉదయాన్నే విపన్గండ్ల మండలం గోవర్ధన గిరి, వీపన్ గండ్ల, చిన్నంబావి, అమ్మయిపల్లి గ్రామాల్లో పర్యటిం చారు. గ్రామాల్లో డ్రై డే సందర్భంగా ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు, పరిసరాలు ఎలా ఉన్నాయి అనే విషయాలు పరిశీలించారు. వర్షాకాలం లో పరిసరాలు, మిద్దెల మీద పాత టైర్లు, కుండలు, కొబ్బరి చిప్పలు, రోళ్ళు, బాటిల్ యొక్క మూతలు వంటి వాటిలో వర్షపు నీరు చేరడం వల్ల వాటిలో దోమలు గుడ్లు పెట్టి దోమల వ్యాప్తి శరవేగంగా జరు గుతుందన్నారు. దోమల వల్ల ప్రాణాంతక డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు వస్తాయని అందువల్ల నిలువ నీరు ఉండకుండా ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలన్నారు. డ్రై డే రోజున పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడి, ఆశ వర్కర్లను ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాలు పరిశీలించడమే కాకుండా ప్రజలకు డ్రై డే, దోమల వ్యాప్తి ఎలా జరుగుతుందో వివరించా లన్నారు. కలెక్టర్ స్వయంగా ఇళ్ల పరిసరాలు పరిశీ లించారు. పాత డబ్బాలు, కుండల్లో నిలువ ఉన్న నీటి ని పడేయాల్సిందిగా ఆదేశించారు. పంచాయతీ సెక్ర టరీలు, అంగన్వాడి, ఆశా వర్కర్లు ప్రజలకు డ్రై డే పై అవగాహన కల్పిస్తున్నార? ఇంటికి వచ్చి ఏమంటు న్నారు అని ప్రజలతో ఆరా తీశారు. ప్రతి గ్రామ పంచాయతీ లో డ్రైనేజ్ నిర్వహణ, మిషన్ భగీరథ నీటి ట్యాంకుల నిర్వహణ, మల్టి పర్పస్ వర్కర్ ల హాజరు రిజిస్టరు (3) రిజిస్టర్లు తపైకుండా పెట్టీ సక్రమంగా నిర్వహించాలని పంచాయతీ సెక్రటరీల ను ఆదేశించారు. అనంతరం చిన్నంబావి మండలం తహశీల్దార్ కార్యాలయంలో ధరణి ఫిర్యాదులను పరిశీలించారు. ధరణి ఫిర్యాదులు తహసిల్దార్ లాగిన్ లో వచ్చిన వాటిని ఎప్పటికప్పుడు సమగ్ర పరిశీలన జరిపి పరిష్కరించాలని తహసిల్దార్ ను ఆదేశించారు.

**అమ్మ ఆదర్శ పాటశాల పనుల పరిశీలన..:** చిన్నం బావి మండలం వెల్టూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. విద్యార్థులకు తాగు నీటి కోలాయి లు, మరుగుదొడ్లు, తరగతి గదుల్లో లైట్లు, ఫ్యాన్ లు ఏర్పాటు చేయడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథ మిక పాఠశాలలో ఇంకా కొనసాగుతున్న మరమ్మతు పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదే శించారు. విద్యార్థులతో మిచ్చటించి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. మూడవ తరగతి ఇంగ్లిష్ మీడియా విద్యార్థులు కుడికలు, గుణింతాలు, చదవడం పై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు . విద్యార్థుల నమోదు శాతం పెంచాలని ఆదేశించారు.

**గ్రోమోర్ రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ..:** గ్రమోర్ రైతు సేవా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ నిలువ, విత్తనాల నిలువ, ఇప్పటి వరకు అమ్మిన విత్తనాలు, ఎరువులు, మిగిలిఉన్న స్టాక్ ను పోస్ టెర్మెండ్ యం త్రంతో సరిచూసుకున్నారు. స్టాక్ సరిపోవడంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్, వీపన గండ్ల ప్రత్యేక అధికారి లక్ష్మప్ప, చిన్నం బావి తహసిల్దార్ ఇక్బాల్, ఎంపీడీఓ రమణ, పంచాయతీ సెక్రటరీ లు ప్రజాప్రతినిధులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# వనపర్తిని మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం: కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుదామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి నార్కోటిక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించగా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న గంజాయి సాగు కేసులు, మాదక ద్రవ్యాలు వాడుతున్న వారి కేసులపై ఆరా తీయగా డిఎస్పీ కృష్ణ కిషోర్ వివరాలు తెలిపారు. 2016 నుండి జిల్లాలో (3) గంజాయి సాగు చేస్తున్న వారిపై కేసులు ఉన్నాయని, వాడిన వారు 17 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. స్పందించిన జిల్లా కలెక్టర్ గంజాయి సాగు పై వ్యవసాయ విస్తీర్ణాధికారుల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సాగును గుర్తించాల్సిన బాధ్యత ఏ.ఈ.ఒ ల పై ఉందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని, కమిటీ లు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి ధ్రువీకరణ చేసి ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అన్ని సంక్షేమ హాస్టళ్లలో ను, గురుకుల, కే.జి.బి.వి ల్లోనూ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాల పై అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాల ఉత్పత్తి కానీ వాడకం కానీ జరిగినట్లు తెలిస్తే 8712671111 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం వాటి అనర్తాల పై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, డి ఎఫ్ ఓ నవీన్ రెడ్డి, ఆర్డీఓ పద్మావతి, డిఎస్పీ కృష్ణ కిషోర్, అబ్కారీ శాఖ సుపటిండెంట్ ప్రభు వినయ్, రవాణా శాఖ అధికారి మానస, విద్యా శాఖ అధికారి గోవిందరాజులు, సంక్షేమ శాఖ అధికారులు, డ్రగ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.





# మాజీ మంత్రి హరీష్‌రావుకు ఎమ్మెల్యే వంశీకృష్ణ ఓపెన్ సవాల్..

- నిరూపిస్తే రాజీనామా చేస్తా
- రాజకీయ సన్యాసానికి సిద్ధమా..?
- రెండు నెలల్లో బిజెపిలోకి హరీష్ రావు

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)- ఆర్.భరత్ జూన్ 28:**

అచ్చంపేట నియోజకవర్గం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ క్యాంప్ ఆఫీసులో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు అర్థం పర్థం లేకుండా మాట్లాడుతున్నాడని, ఇది ఆయన స్థాయి దిగజారుడుతనానికి నిదర్శనమని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శుక్రవారం క్యాంప్ ఆఫీస్ లో మీడియాతో చిట్ చాట్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లి లో బీజేపీ పార్టీకి అత్యధిక ఓట్లు పడ్డాయని అసత్య ప్రచారాలు చేయడం ఇక మానుకోవాలని హితవుపలికారు.సూటిగా ప్రశ్నిస్తున్న మీ మామ కేసీఆర్ సిద్దిపేటలో వలస వచ్చిన బిడ్డ హరీష్ రావు అని కానీ సీఎం రేవంత్ రెడ్డి స్వశక్తితో రైతుబిడ్డ ఈ రాష్ట్రానికి సీఎం కావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

సీఎం సొంత ఊరులో బీజేపీకి అధిక ఓట్లు వచ్చాయని హరీష్ రావు నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాని, అలాగే నీవు కూడా రాజకీయ సన్యాసానికి సిద్ధమా అని ప్రతి సవాల్ చేశారు.ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ప్రతులను ఎమ్మెల్యే చూపిస్తూ.. కొండారెడ్డి పల్లి గ్రామంలో 15, బూతులో బీజేపీకి 107 ఓట్లు బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీకి 694 రాగ, 16వ బూతులు బీఆర్ఎస్ కు 65 బీజేపీకి 115 కాంగ్రెస్ పార్టీకి 527 ఓట్లు వచ్చాయని మొత్తంగా అత్యధికంగా కొండారెడ్డిపల్లి గ్రామంలోనే 983 ఓట్లు లీడు వచ్చింది ఈ గ్రామమే అన్నారు.

మీ స్థానిక నాయకుడు గువ్వల బాలరాజు చెప్పిన మాటలు పట్టుకొని తప్పుడు ప్రచారం చేయడం మీకు తగదన్నారు.కావున మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి తన స్వశక్తితో ఇండిపెండెంట్ గా జడ్పిటిసి, ఎమ్మెల్యే ఎంపీ నేడు సీఎం పదవిలో రైతుబిడ్డ కొనసాగడం ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు అచ్చంపేట నల్లమల్ల ప్రాంతానికి ఈ రాష్ట్రానికి గర్వకారణం అన్నారు.మొన్న జరిగిన ఎంపీ ఎలక్షన్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి 400 కోట్లు ఖర్చుపెట్టిన ఎందుకు గెలవలేకపోయారని అక్కడ నలుగురు మీ పార్టీ ఎమ్మెల్యే ఉన్నారు కదా అని ఎద్దేవా చేశారు.

**రెండు నెలల్లో బీజేపీలోకి హరీష్ రావు..**

ఈ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ సచ్చిపోయి బీజేపీ పార్టీని బతికించిందని ఎమ్మెల్యే హాట్ కామెంట్స్ చేశారు.ఈ నేపథ్యంలోనే చాలా చోట్ల బీఆర్ఎస్ పార్టీ డిపాజిట్ గల్లంతు అయిన విషయాన్ని గుర్తు చేస్తూ రాబోయే రెండు నెలల్లో తన మామ కేసీఆర్ సూచనలతోనే బీజేపీ పార్టీలో కర్చీఫ్ వేసుకోని రెండు నెలల్లో హరీష్ రావు బీజేపీ పార్టీ లోకి మారడం ఖాయం అన్నారు.మొత్తంగా కాంగ్రెస్ పార్టీకి రెండు శాతం ఓట్లు పెరిగాయని ఈ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి 16 శాతం ఓట్లు తగ్గాయి అన్నారు.ఈ సమావేశంలో అచ్చంపేట జడ్పీటీసీలు, అనంతరెడ్డి పార్టీ అధ్యక్షుడు వెంకట రెడ్డి హరి నారాయణ గౌడ్, ప్రతాప్, మాజీ ఎంపీపీ రామనాథం, ఆనంద్, ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# పెద్దమందడిలో ఘనంగా చిన్నన్న జన్మదిన వేడుకలు

**పెద్దమందడి, నేటి ఫోకస్ న్యూస్:**

పెద్దమందడి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి 72వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జగత్ పల్లి పెంటన్న యాదవ్ అధ్యక్షతన జిల్లా గ్రంథాలయ కార్యాలయం ముందు కేక్ కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరినొకరు కేక్ పంచుకొని తిన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారెడ్డి చిన్నతనం నుండే ఓ క్రమశిక్షణ కలిగిన విద్యార్థిగా ఎదిగి ఉన్నత చదువులు చదివి రాజీవ్ గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితుడుగా మెలుగుతూ అంచలంచెలుగా మచ్చలేని నాయకుడిగా ఎదిగారని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వాకిటి శ్రీనివాసులు సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మైనారిటీ సెల్ అధ్యక్షులు వహీద్ ఎస్టీ సెల్ అధ్యక్షులు భీమా నాయక్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ గట్టు రాజు సింగిల్ విండో డైరెక్టర్ వాకిటి నరేష్ మద్దిగట్ల మాజీ సర్పంచ్ చెన్నకేశవులు నాయకులు శేఖర్ రెడ్డి పల్లె సత్యనారాయణ ఐ. ప్రవీణ్ రెడ్డి కొండా రవీందర్ రెడ్డి మణిగిల్ల సురేష్ రాఘవేందర్ రెడ్డి శివరాజ్ జయరాం కృష్ణయ్య రమేష్ నాయక్ గోపాల్ నాయక్ నాగరాజు రాములు తదితరులు పాల్గొన్నారు.



# దేశ వ్యాప్తంగా జూలై 1నుండి నూతన చట్టాలు

- నూతన చట్టాలపై జిల్లా పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి దశల వారీగా ముగిసిన శిక్షణా తరగతులు
- ప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి
- నల్లగొండ జిల్లా పోలీసులకు నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐ.పి.ఎస్

**నల్లగొండ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 28:**



నూతన చట్టాల పై జిల్లా పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి జిల్లా పోలీసు కార్యాలయం నందు దశల వారిగా ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐ.పి.ఎస్ పాల్గొని ప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. జులై ఒకటో తేదీ నుండి అమలులోకి రానున్న నూతన చట్టాల పట్ల ప్రతి ఒక్క పోలీసు అధికారి మరియు సిబ్బంది అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో జిల్లాలోని ప్రతి అధికారులు మరియు సిబ్బందికి ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. జులై 1వ తేది నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు అనుగుణంగా కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా, పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలమని, కొత్త చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన రావాలంటే ప్రతి ఒక్కరిలో నేర్చుకోవాలనే తపన ఉన్నప్పుడే సాధ్యం అవుతుందన్నారు. కొత్త చట్టాల అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. అప్పుడే బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆయా సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చాన్నారు. అరెస్ట్, వాంగ్మూలం నమోదు నందు పాటించవలసిన జాగ్రత్తలు పాటిస్తూ నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించవలసిన తీరు, తదితర అంశాలపై కొత్త చట్టాలలో మార్పుల గురించి వివరించారు. భారతన్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాలను రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలను నేర్చుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ నూతన చట్టాలపై పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడంలో సమన్వయాధికారిగా వ్యవహరించిన అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రాములు నాయక్, డిఎస్పీ రమేష్, నల్గొండ డి.ఎస్.పి శివ రాం రెడ్డి, డి.సి.ఆర్బీ డిఎస్పీ సైదా, సి.ఐ.లు రాఘవరావు, కరుణాకర్, మహాలక్ష్మయ్య, సైదులు ఎస్సైలు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.